94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

అమరావతి సంపుటి : 8 సంచిక : 4, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 13 - ఆదివారం 19 మార్, 2023
Amaravati Volume : 8 Issue : 8, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 13- Sunday 19 Mar, 2023

వివరాలు2లో...



వరదలు తగ్గగానే.. భారీగా ఇసుక

వివరాలు3లో...



'మహిళా సంక్షేమమే మా తొలి ప్రాధాన్యత'

వివరాలు3లో...



కొత్తగా 60 కార్పొరేషన్లు

వివరాలు4లో...



నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురవుతున్న తెలుగు భాష...

## 'పవర్ గ్రిడ్'కు సీఎస్ఆర్ ఎక్సలెన్స్ అవార్డు



**న్యూఢిల్లీ :** పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హాజరయ్యారు. సామాజిక బాధ్యత కింద రూ.100 కోట్లకుపైగా వెచ్చించి ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో సమీకృత నీటి నిర్వహణ వ్యవస్థల ఏర్పాటుకు చేసిన కృషికి గుర్తింపుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు ఈ అవార్డు దక్కింది. కోవింద్ చేతుల మీదుగా సంస్థ చైర్మన్, ఎండీ కందికుప్ప శ్రీకాంత్ అవార్డు అందుకున్నారు.

## మైనార్టీ సమస్యలను వివరిస్తున్న ఆయూబ్ ఖాన్



**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ను ఆ పార్టీ మైనార్టీ విభాగం మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ అయూబ్ ఖాన్ అమరావతిలో కలిశారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సజ్జల ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముస్లింల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ ఆయనకు అయూబ్ ఖాన్ వినతి పత్రం అందజేశారు.

## మూడు కోతుల బొమ్మలతో..



**రాజధాని వార్తలు, మంగళగిరి :** నాగరికత ప్రపంచంలో ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్ వినియోగిస్తున్నారు. ప్రపంచాన్ని తమ చేతిలో బంతిలా చేసుకుని నెట్ ద్వారా సమస్త విశేషాలను చూస్తున్నారు. వాటిలో మంచిని చూడాలి, చెడును చూడకూడదు, వినకూడదు అనే సందేశాన్ని ఇస్తూ మూడు కోతుల బొమ్మతో లోగో చేసి గూగుల్ కాంటెస్ట్‌కు పంపించిన మంగళగిరి చెందిన కట్టెపోగు శైలజ

# ఆంధ్రా అభివృద్ధి

- కేంద్ర ప్రభుత్వం నుంచి 42 శాతం నిధులు ఆంధ్రాకు (జీఎస్టీ ఆదాయం) ప్రతి సంవత్సరం రావలసి ఉంది
- త్వరలో రానున్న నూతన ఇండస్ట్రీ పాలసీతో ఆంధ్రాలో పరిశ్రమలకు మరిన్ని అవకాశాలు
- ఇప్పటికే రూ.3300 కోట్ల నిధులు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన మూడు అంతర్జాతీయ సంస్థలు



**రాజధాని వార్తలు, డెస్క్ :** ఆంధ్రా అభివృద్ధికి సమగ్ర పణాళికలు రచించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందుకెళ్తున్నారు. ఈ దశగా తాను రచించిన నవరత్నాలను ఆంధ్రా ప్రజల కొరకు ప్రకటించి ఎన్నికలలో అఖండ విజయం సాధించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంతో మొదలు, గత ఐదు నెలల్లో నవరత్న పథకాల అమలును పరుగులు పెట్టించారు.

అయితే గత టీడీపీ ప్రభుత్వ నిర్వాహకంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి అప్పుల భారం ప్రజలపై రుద్దారు. అంతేకాకుండా టీడీపీ మ్యానిఫెస్టోను అమలుపరచకుండా ప్రజలను అన్ని సేవలు అందించామని మీడియా ద్వారా పలుమార్లు నమ్మించే ప్రయత్నం చేశారు. టీడీపీ మ్యానిఫెస్టోలో చెప్పింది చేసి ఉంటే ప్రజల తీర్పు మరోలా ఉండేది.

ఇక నూతనంగా ఏర్పడిన వైయస్సార్‌సీపీ ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకిచ్చిన నవరత్న పథకాలను అమలు పరచడంలో క్షణానైన వృద్ధా చేయట్లేదు. క్యాబినేట్ మంత్రులు, అధికారులు, సలహాదారులతో ప్రభుత్వ పథకాలను అత్యంత వేగంగా అమలుపరుస్తున్నారు. అయితే నవరత్నాల పథకాలకు నిధులు అవసరమైన విషయం విధితమే. ఆ దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

రాష్ట్రానికి రావలసిన నిధులను విడుదల చేయమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పలుమార్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా ను, మరికొందరు మంత్రులను కూడా కలిసి నిధులు రాబట్టటానికి ముమ్మర ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ అధికారుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అర్జీలను పంపించారు. కేంద్ర ప్రభుత్వం ఆసరాగా ఉంటానని చెప్తున్నప్పటికి ఆచరణలో పెట్టకపోతే మాత్రం వైయస్సార్‌సీపీ పార్టీ తన పథకాలను ఆంధ్రాలో అమలు చేయటం కష్టమని ప్రజలు భావిస్తున్నారు. ప్రతి ఏడాది రాష్ట్రానికి పన్నుల రూపంలో దాదాపు 42 శాతం నిధులు రావలసివుంది. **ఇది ఆంధ్రుల హక్కు.** కేంద్ర ప్రభుత్వం సమయానుకూలంగా రావలసిన 42 శాతం నిధులను వచ్చే ఏడాది విడుదల చేస్తే తమవంతు బాధ్యత నిర్వహించినప్పటికీ ఆంధ్రా ప్రజలకు మేలుచేకూరుతుంది.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీ పాలసీని త్వరలో ప్రకటిస్తామన్నారు. త్వరగా విధివిధానాలను ప్రకటించాలని పారిశ్రామిక వర్గాలు కొరుతున్నాయి. దాంతో మదుపరులు, వ్యాపార సంస్థలు, అంకుర సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టటానికి ముందుకువచ్చే మంచి అవకాశం ఉంది. ఇప్పటికే ఆ దిశగా పెట్టుబడులు పెట్టేందుకు మూడు విదేశీ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందించాయి. ఆ సంస్థల ద్వారా 22 వేల మంది కార్మికులకు ఉపాధి లభించే అవకాశంముందని ఏపీ పరిశ్రమ శాఖ తెలిపింది. వీటిలో ఒకటి ఎటిజి టైర్ల కంపెని వైజాగ్‌లో, రెండు వింగ్‌టేక్ సెల్ ఫోన్ల సంస్థ రేణిగుంటలో, మూడు పాద రక్షకళ కేంద్రం ఇంటెలిజెంట్ సేజ్ శ్రీకాళహస్తిలో నేలకొల్పొటానికి పరిశ్రమల శాఖ సూత్ర ప్రాయంగా ఆమోదించిందని తెలిసింది. **ఈ మూడు సంస్థలు కలిపి దాదాపు రూ 3300 కోట్ల పెట్టుబడులు పెట్టడం శుభ పరిణామం.** ఏపీ పరిశ్రమశాఖ పై మూడు సంస్థలకు ఇవ్వవలసినా రాయతీలను, భూమి మొదలగు మౌలిక సదుపాయాలను సత్వరమే త్వరగా కేటాయించాలి. దీంతో మరిన్ని పరిశ్రమలు ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశంముంటుంది. ప్రజలకు ఉపాధి లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. అంతేకాకుండా ఆంధ్రాలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి కేంద్రాలుగా గుర్తించి స్థానికులకు అనుకూలంగా ఉండే వివిధ పరిశ్రమలు వచ్చేటట్లు ప్రణాలికలు రచించి ఆ దిశగా పరిశ్రమల శాఖను పరుగులు పెట్టాల్సిన భాధ్యత పరిశ్రమ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి పై ఉందనే చెప్పుకోవాలి.

దీంతో రాష్ట్రానికి మరిన్ని నిధులు సమకూరుతాయి. నవరత్న పథకాలు అమలౌవుతాయి. ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అందుతాయి. **ఈ నేపథ్యంలో కొంత మంది ప్రజలకున్న అపోహలు తొలగి వైయస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలే కాకుండా ఆదాయ వనరులను కూడా సమకూర్చుకొవడంలో ముందుంటుందని నమ్మకం కుదురుతుంది.** దాంతో రాష్ట్రం అభివృద్ధి పథకంలో నడుస్తుందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. జగన్‌మోహన్ రెడ్డి చెప్పిందే చెస్తారనే నమ్మకం ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలుస్తుంది.

## అందుబాటులో ఎమ్మెల్యే శ్రీదేవి ?

**రాజధాని వార్తలు తాడికొండ :** రాజధాని అమరావతి ప్రాంతంలోని తాడికొండ నియోజకవర్గాన్ని వైఎస్ ఆర్ పార్టీ గెలిచి ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి గుంటూరు లోనే తన కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. అయితే గుంటూరులోని ఆమె ఆఫీసు తాడికొండ నియోజకవర్గ సామాన్య ప్రజలకు దూరమే కాకుండా, తమ సమస్యలను వివరించే అవకాశం లేదంటున్నారు. ఒకవేళ గుంటూరులోని ఆమె కార్యాలయనికి వెళ్తె ఆమె అందుబాటులో ఉంటుందో లేదో తెలియట్లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఒకవేళ ఎమ్మెల్యే అపాయింట్ తీసుకుని వెళ్లినప్పటికి దాదాపు 2 లేక 3 గంటలు వేచి ఉండాల్సి వస్తోందని నియోజకవర్గ ప్రజలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే సమయపాలన పాటిస్తే సంతోషిస్తామంటున్నారు. ఇటీవల దాదాపు రాజధాని ప్రాంతం నుండి 100 కుపైగా రైతులు పార్టీలకతీతంగా ఎమ్మెల్యేను కలవడానికి వెళ్తే



3 గంటలకు పైగా వేచి ఉండాల్సి వచ్చిదంటున్నారు. ఉత్సాహంతో ఎమ్మెల్యేతో కలిసి తమ గోడు వినిపిద్దామన్న కొంతమంది పెద్దరైతులు ఎమ్మెల్యేను కలవకుండానే వెనుదిరిగారని స్థానిక నేతలు చెప్పారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే తుళ్ళూరు మండల ప్రాంతంలో ఒక ఆఫీసు పెట్టుకొని అందుబాటులో ఎప్పుడు ఉంటారో తరచూ ప్రకటిస్తే ఎక్కువమంది ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

## వినతులను పంపండి

**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రములో ప్రస్తుతం అమలు అవుతున్న వివిధ ప్రణాళికలు, వాటి అమలు తీరులను అధ్యయనం చేసి, రాజధానితో సహా రాష్ట్ర అభివృద్ధిపై ఒక సమగ్ర వ్యూహము రూపొందించి ప్రభుత్వానికి అందజేయడాని కిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిపుణుల కమిటీ నియమించడం జరిగింది. ఈ నిపుణుల కమిటీ తమ నివేదిక రూపకల్పనలో ప్రజల నుండి వినతులను స్వీకరించుటకు ప్రతిపాదించడమై నది. ప్రజలు ఈ విషయంపై తమ యొక్క సూచనలను సలహాలను, విజ్ఞాపనలను ఈ మెయిల్ ద్వారా గాని లేదా పోస్టు ద్వారా ఈ క్రింద చిరునామా కి గాని తేది 12-11-19 లోగా పంపించవలసినదిగా కోరడమైనది. ఈమెయిల్:

expertcommittee2019@gmail.com

చిరునామా:

D.No. 56-15-53,
Vinayaka temple road,
Patamata, Vijayawada, 520010.

## అధికారంలోకి వస్తాం సురేశ్ ప్రభు



**రాజధాని వార్తలు, విశాఖ :** ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధికారం చేపట్టే విధంగా బలోపేతం అవుతుందని ఆపార్టీ రాజ్యసభ సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి సురేశ్ ప్రభు అన్నారు ఎవరితోనూ పొత్తు పెట్టుకోవలసిన అవసరం లేని పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల ఎంతోమంది లబ్ధిపొందుతున్నారని పేదప్రజలను ఆరోగ్యపరంగా అదుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఈపథకం కోసం కేంద్రం ఇచ్చే నిధులను ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానికి వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ అని పేరు పెట్టుకుందని ఆరోపించారు. తాను దత్తత తీసుకున్న విశాఖలోని పాంద్రంకి గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని సురేశ్‌ప్రభు చేప్పారు. ఈసమావేశంలో మాజీ ఎంపీలు హరిబాబు, పురంధరేశ్వరి, ఎమ్మెల్సీ మాథవ్ పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతినిధిగా జుల్ఫి

**రాజధాని వార్తలు, అమరావతి :** తూర్పు, మధ్య తూర్పు దేశాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జుల్ఫిరావ్డ్జీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. మధ్య తూర్పు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, బ్యూరోకాట్లతో మంచి సంబందాలు కలిగి ఉన్న జుల్ఫీ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

రాజధాని వార్తలు పత్రికను ఆన్‌లైన్‌లో...
www.rajadhanivartalu.com
youtube/rajadhanivartalu
twitter/rajadhani
9440662699

## సోషల్ మీడియా






మహారాష్ట్రలో 35 స్థానాల్లో ఎంఐఎం పోటీ చేయడం ద్వారా మైనార్టీ ఓట్లను చీల్చి బీజేపీకి మేలు చేసిన ఒవైసీ

- బషీర్ అహ్మద్ (ఐయుయంఎల్ రాష్ట్ర అధ్యక్షులు)



A journalist asked this Syrian girl to smile for a click... She smiled with all the pain in her eyes. This picture is a symbol of a disgraceful and shameful world we are living in!!



# రాజధాని వార్తలు

కలం

## రాజధాని అమరావతి రైతు కూలీల దుస్థితి

రాజధాని గా అమరావతిని ప్రకటించటంతో అమరావతి లోని రైతు కూలీల పరిస్థితి అగమ్య గోచరమైందని చెప్పటంలో సంకోచమేమి లేదు. అందరికీ తెలిసిందే. అప్పటి ప్రభుత్వం దాదాపు 2 లక్షల మంది రైతు కూలీలు ఉంటారని అంచనా వేసింది. భూములు ప్రభుత్వం రాజధాని కొరకు తీసుకోవటంతో కూలీలకు పొలం పనులు లేకుండా పోయాయి. స్థానికంగా నివాసముంటున్న రైతు కూలీలకు నెలవారీ పెన్షన్ ను అప్పటి ప్రభుత్వం ఇస్తామంది.

రాజధాని 29 గ్రామాలలో స్థిర నివాసముంటున్న ఉంటున్న వారి జాబితాను తయారు చేసింది. అందులో కూడా ఎన్నో సిఫార్సు ఉన్న వాళ్ళకే ఇచ్చినట్లు అనేక ఆరోపణలు వచ్చాయి. తుదకు ఒక్కో కుటుంబానికి రూ. 2500 నెలకు ఇస్తున్నారు. అవి ఏట్టిపరిస్థితులలోను చాలవని కూలీల వాదన. వారి వాదన నిజమే. కొన్ని కుటుంబాలు సుదూర ప్రాంతాలకెళ్ళి పొలం పనులు చేసుకుంటున్నారు. మరికొందరిదేమో ఆలా చేయలేని నిస్సహాయ స్థితి. పలు మార్లు అప్పటి ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఆలంబన కలుగలేదు.

ఇక ఇప్పటి ప్రభుత్వం రాజధాని అమరావతి పరిధి లోని రైతు కూలీలకు నెలకు రూ . 5000.00 ఇస్తామంది. అది ఏప్పటినుంచి అమలు చేస్తారో స్పష్టత ఇస్తే బావుంటుంది. అలాగే పెన్షన్ ఇవ్వటంలో జాప్యముండరాదు. అలాగే ప్రతి గ్రామంలోను అర్హులైన రైతు కూలీలు ఇంకా ఉన్నారు. మరోసారి రైతు కూలీల జాబితాను తయారు చేసి అర్హులైన వారందరికీ నెల వారీ పెన్షన్ ఇవ్వాలని , అలాగే స్థానికంగా ఉన్న ఈ రైతు కూలీలకు ఏమైనా పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్థానికంగా ఉన్నటువంటి కొన్ని సంస్థల లో ప్రభుత్వం చొరవ తీసుకుని రైతు కూలీలకు పని అవకాశాలను కల్పించాలని ఈ 29 గ్రామాలలోని రైతు కూలీలు కోరుకుంటున్నారు.

రాజధాని అమరావతి గ్రామాలలో ఒకప్పటి తోటలు , చెట్లు పంటలు లేకపోవటంతో పర్యావరణం విధ్వంసం కాక పోయినప్పటికీ ధ్వంసం అయిందనే చెప్పాలి. చెట్లు లేవు. చెరువులు పూడ్చేసారు. కాలువలు లేవు. భూమి నైసర్గిక రూపం మారింది. వాతావరణం లో మార్పులొచ్చాయి. రాజధాని రాక మునుపు కంటే ఇప్పుడు వేసవి లో విపరీతమైన ఎండ ఉంటోంది. ప్రభుత్వం ఈ 29 గ్రామాల పరిధిలో కొన్ని లక్షలలో కాకపోయినప్పటికీ వేలలో మొక్కల ను నాటిస్తే కొంతవరకైనా పర్యావరణాన్ని రక్షించిన వారౌతారు. కొంతవరకైనా వేసవి కాలంలో ఉపశమనం లభిస్తుంది. ఈ మొక్కలను నాటించి, వాటిని జాగ్రత్తగా పెంచి, పోషించే పనులను, ఆ కార్యక్రమాన్ని రైతు కూలీలకు అప్పగిస్తే వారికి పని కల్పించినట్లవుతుంది. రైతు కూలీలకు కొంత ఆదాయం సమకూరుతుంది. ప్రభుత్వం ఆ దిశగా ముందడుగు వేస్తుందని ఆశిద్దాం !



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com
rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

# అందరివాడు అంబేద్కర్

(ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా)

సమసమాజం కోసం అహరహం పోరాడి, సనాతన ధర్మంకాదు సమాన ధర్మం కావాలని నినిదించిన మహామేధావి డాక్టర్. అంబేద్కర్. మానవులందరికీ సమాన హక్కులుండాలని భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను ప్రవేశపెట్టారు. అయితే చాలా మంది ఆయన దళితులకు రిజర్వేషన్లు కల్పించి వారి కోసం మాత్రమే పోరాడారని అపోహపడుతుంటారు. కాని అది నిజం కాదు. ఆయన సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరే రాజ్యాంగ రచన చేశారు. అయితే ఓట్లకోసం వివిధ ప్రభుత్వాలు, పార్టీల నాయకులు ఆయన జయంతి, వర్ధంతి రోజుల్లో మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు వరాలు కురిపించి ప్రజల్లో ఈ విధమైన భావన కలిగించారు.

ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండగా, కేరళలోని ప్రఖ్యాత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్లారు. అర్చకులంతా మూకుమ్మడిగా అక్కడికి వచ్చి తాడు అడ్డుగా పట్టుకున్నారు. ప్రధాని కదా ప్రత్యేకంగా ఆహ్వానించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఆమె అనుకున్నారు. అయితే అలా జరగలేదు. వితంతువులకు ఆలయం ప్రవేశంలేదని ఆమెను వారు అడ్డుకున్నారు. అదీ.. మనుధర్మశాస్త్రం. ఇలాంటి అనుభవమే ఆమెకు ఒడిశాలోని ప్రఖ్యాత జగన్నాథ ఆలయంలో జరిగింది. దీనివల్ల తెలిసేదేమంటే ఆమె ప్రసిద్ధ కాశ్మీరు బ్రాహ్మణ కుంటుంబంలో మోతీలాల్ నెహ్రూ మనుమరాలిగా పుట్టినా, ప్రధమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె అయినా అంబేద్కర్ రాజ్యాంగం లేకపోతే ఆమె ప్రధాని అయ్యేవారు కాదు.. ఎందుకంటే మనుధర్మ శాస్త్రం ప్రకారం స్త్రీలకు స్వాతంత్ర్యం, పరిపాలనా హక్కులేదు. మనువు చెప్పిన దాని ప్రకారం విష్ణుమూర్తి ముఖం నుంచి బ్రాహ్మణుడు, భుజానుంచి క్షత్రియుడు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు పుట్టారు. ఈ ఫార్ములానే అధికార బీజేపీ మళ్లీ అమలు లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది.దీనిప్రకారం **శూద్రులకు, నిమ్నవర్గాలకు చదువు నిషేధం. పాలనా అధికారాలు లేవు. చదువు ఉండదు కాబట్టి ఉద్యోగాలు ఉండవు. దీంతో పై వర్గాలకు సేవ చేసుకుంటూ బానిస బ్రతుకులు బ్రతకాలి.** వాస్తవానికి అంబేద్కర్ అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ రాజ్యాంగం రాయకపోయినట్లయితే నరేంద్రమోడీ కూడా ప్రధాని అయ్యేవారుకాదు.. కులా ఆచారం ప్రకారం నూనె అమ్ముకుంటూ బ్రతికేవారు. మనరాష్ట్రాన్ని చూస్తే స్వాతంత్ర్యానంతరం రెండే కులాలు ఇప్పటికీ పాలన చేస్తున్నాయి. ఈ రెండు కులాలు శూద్రకులాలే అన్నది గుర్తించాల్సిన అంశం. వీరంతా అంబేద్కర్‌కు రుణపడి ఉన్నవారే..అంబేద్కర్ జనాభాలో సగం ఉన్న మహిళలకు,కార్మికులకు ఇంకా ఈ దేశంలో ఏవర్గానికైనా సమాన ప్రాతిపదికన అవకాశాలుండే విధంగా సమన్యాయం చేశారు.అయితే ఒక కులానికి అతని సేవలు పరిమితమయ్యాయని భావించడం ఆయా వర్గాల ప్రాంతాల్లో మాత్రమే ఆయన విగ్రహాలు నెలకొల్పాలని వెలివేయడం మూర్ఖత్వాన్ని వెళ్లగ్రక్కటమే అవుతుంది. సమాజం ఇలా మారడం వెనుక ప్రభుత్వాల కుయుక్తులు కూడా ఉన్నాయి. అంబేద్కర్ జయంతి,వర్ధంతికి మాత్రమే ప్రభుత్వాలకు దళితులు గుర్తుకు వస్తారు. వాళ్లకు అది చేస్తాం ఇది చేస్తాం అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ బడ్జెట్‌లో అంతకేటాయించాం అంటుంటారు. వాస్తవానికి అవన్నీ దారిమళ్లుతాయి. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆయా వర్గాలు రిజర్వేషన్లు, కేటాయింపులు ఖర్చుచేస్తే 70 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంతగా ఉండేవి కావు. ప్రస్తుత నయా ప్రభుత్వాలు జాతీయ సంపద అంతా బడా కార్పొరేట్ల చేతుల్లో పెట్టడానికి తహతహ లాడుతున్నాయన్న విషయం తెలిసిందే.



**ప్రకటనల ఆర్భాటం**

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల వాగ్దానాలకే పరిమితం అవుతూ ఆధిపత్య వర్గాలకు దోచిపెడుతుంటారు. నిమ్నవర్గాలకు కేటాయించిన బ్యాంకు రుణాలను చాలా మంది ప్రజాప్రతినిధులు ఆయా వర్గాల ప్రజల పేరుతో వారికి తెలియకుండానే రుణాలు పొంది, పరిశ్రమలు, ట్రావెల్ సంస్థలు నడుపుతున్నారన్న కథనాలు ఉన్నాయి. బడ్జెట్‌ను దారి మళ్లిచడం ఈ మధ్యకాలంలో మామూలయిపోయింది. నడిచేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలే అయినప్పటికీ లబ్ధి పొందుతోంది మాత్రం నాయకులే.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులు, మైనార్టీల పట్ల వివక్ష, దాడులు పెచ్చరిల్లాయి. భద్రత కరువైంది. ఇది ప్రపంచవ్యాప్తంగా తెలిసిన నిజం. అయినా ఎస్సీ,ఎస్టీ చట్టాలను నీరుకారుస్తున్నారు. మార్చి 20న ఎస్సీ, ఎస్టీ చట్టాలను సడలిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై దళితులు శాంతియుతంగా భారత్ బంద్ చేపడితే హిందూ మతోన్మాది రాజాసింగ్ చౌహాన్ తుపాకీతో ఆరుగురిని కాల్చిచంపడం సీసీ కెమేరాలు బహిర్గతం చేశాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం ఇంకా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ బిల్లు దుర్వినియోగం అవుతోందని చెప్పడం ఎంతవరకు సబబు ? రాజస్థాన్‌లో 5 వేల మంది రాజస్థాన్‌లోని మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరోసి లాల్ జవేద్, సిట్టింగ్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ జాతవ్ ఇళ్లను తగలబెట్టారు. ఎమ్మెల్యేల ఇంటికే భద్రత లేనప్పుడు సామాన్య దళితుల సంగతేంటని ప్రశ్నించినా ప్రభుత్వం నోరు విప్పడం లేదు. 2018 జనవరి 1న కోరేగావ్‌లో శాంతియుతంగా జరుపుతున్న దళితుల పండుగలో హింసను ప్రేరేపించిన వ్యక్తిని ఇంకా అరెస్టు చేయనేలేదు. ఇలా దేశవ్యాప్తంగా చూస్తే ఎన్నో దౌర్జన్య కాండలు, హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని కనీసం నమోదు చేసేవారు కూడా ఉండరు, చాలా చోట్ల బాధితులనే నిందితులుగా, దోషులుగా నిలబెడుతున్నారు. వీటిని నిలువరించాల్సిన ప్రభుత్వాలు ధనవంతులు, భూస్వాములు, పారిశ్రామిక వేత్తల పక్కన నిలబడి దేశంలో 80శాతం ప్రజలను అణగదొక్కటమే కాకుండా నిమ్నవర్గాలు చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని బొంకుతున్నాయి. రెండు, మూడుశాతం ఉన్న ప్రజలు దశాబ్దాల తరబడి ప్రజల్లో కులమత ప్రాంతీయ బేధాలు సృష్టించి తమ పదవులను కాపాడుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా రాష్ట్రంలో అధికస్థాయిలోనే దళితులపై దౌర్జన్యకాండలు చెలరేగాయి. ఇంతవరకూ వాటిపై సరైన నివేదికకాని, కేసుల నమోదు కాని జరగలేదు సరికదా ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిమ్నవర్గాల ఆందోళల అణిచివేతకు పాల్పడింది. పెదగొట్టిపాడు,నక్కల దిన్నె, జెర్రిపోతుల పాడు, దేవరపల్లి, గరగపర్రులు అందుకు తాజా ఉదాహరణలుగా నిలుస్తాయి.

అంబేద్కర్‌కు మేమిచ్చిన గౌరవమర్యాదలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని చెబుతున్న ప్రధాని మోడీ హయాంలోనే ఉనాతో సహా అనేక ఉదంతాలు జరిగాయని గుర్తుంచుకోవాలి. చనిపోయిన ఆవు చర్మాన్ని ఒలిచిన దళిత యువకులపై అగ్రవర్ణాలు జరిపిన దాష్టికాన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. 2018 మొదటిలో కేంద్రంలోని అన్నిసంస్థల్లో ఐదేళ్లుగా ఖాళీగా ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెల్లడించాలని కేంద్రం నోటిఫికేషన్లు జారీ చేస్తూ **ఐదేళ్లకు మించి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టులను రద్దు చేస్తూ, వాటిని ఓపెన్ కేటగిరిలో భర్తీ చేయాలని ఆదేశించింది.** దీంతో వేలాది ఉద్యోగాలు దళితులకు అందకుండా పోయాయి. 2008 నాటికి 25,522 బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండగా, బీసీలకు 11,797 ఉద్యోగాలు ఉన్నాయి. హోంశాఖలో 3,393, రెవెన్యూలో 2,988, ఆర్థికశాఖలో 1,425, రక్షణశాఖలో 1,268 పోస్టులను భర్తీ చేయకుండా కేంద్రం తొక్కిపట్టి ఉంచింది. 2012 నాటికే బ్యాక్‌లాగ్‌పోస్టుల్లో 74 శాతం భర్తీ చేయాలని లక్ష్యం చేసుకొని 64 శాతం ఉద్యోగాలు కల్పించారు.

**సాక్షాత్తూ ప్రధాని మోడీని గుజరాత్ అల్లర్లవిషయంపై విలేకరులు ప్రస్తావించగా, కుక్కపిల్లలు కారు కిందపడితే బాధగానే ఉంటుందన్నారు. ఇది దేనికి సంకేతం...? సాటి మనిష్యులను కుక్కపిల్లలతో పోల్చడం సరైదేనా ?**

**మన మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరైనా ఎస్సీఎస్టీ కులాల్లో పుట్టాలని కోరుకుంటారా ? అని అన్నారు. గతంలో మరో మంత్రి ఎస్సీ, ఎస్టీలు చదువుకోరు, శుభ్రంగా ఉండరు అని తీసివేతగా మాట్లాదారు. మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రవీంద్ర చవాన్ దళితులను పందులతో పోల్చారు. వీరంతా ప్రజాప్రతినిధులు .. అసలు ప్రజల పట్ల సమాన భావనే లేని ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండటం మన దౌర్భాగ్యం. వారికి మనసొమ్ములతో భోగభాగ్యాలు కల్పిస్తున్నాం...వీరిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కోర్టులు ఎస్సీ, ఎస్టీ దుర్వినియోగం అవుతోందని బాధపడిపోవడం కొసమెరుపు.**

ఏది ఏమైనా అణగారిన వర్గాలపై ఉక్కుపాదం మోపాలని చూస్తే..ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు తిరుగబడతారు.. తిరుగుబాటు.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుంది... శాంత్రి భద్రతలు లేని ఏ రాష్ట్రం, ఏ దేశం అభివృద్ధి చెందదు...

**- రాజధాని వార్తలు**

# గ్రామ, వార్డు వలంటీర్లకు సీఎం జగన్-సెల్యూట్

## 1వ పేజీ తరువాయి

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సైన్యం వొలంటీర్ల సేవలను చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబు కుళ్లుకుంటున్నారని మంత్రి పేర్నినాని పేర్కొన్నారు. మాట తప్పకుండా ప్రజలకు సీఎం వైయస్ జగన్ సేవ చేస్తున్నారని తెలిపారు. జగనన్న సైన్యానికి మంత్రి శుభాభినందనలు తెలిపారు. సోమవారం పోరంకిలో ఏర్పాటు చేసిన



వొలంటీర్ల సత్కార కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.

వైయస్ జగన్ సీఎం అయిన కొత్తలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తామంటే..40 ఏళ్ల ఇండస్ట్రీ ఏమన్నాడు. పేదల పట్ల, సమాజం పట్ల అంకిత భావం కలిగిన 2.40 లక్షల మంది జగనన్న సైన్యం గురించి చంద్రబాబు ఏమన్నారంటే..బ్యాగులు మోసేవారు అన్నారు. కానీ ఈ జగనన్న సైన్యం చేసే పనిని చూసి 40 ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద సంఖ్యలో పింఛన్లు పంపిణీ చేసే సర్వర్లు కూడా ఈ రోజు యాంగ్ అవుతోంది. జగనన్న సైన్యం కాబట్టే ఎత్తుకు పైఎత్తు వేస్తూ తెల్లవారకముందే..కోడి కూయకముందే పింఛన్ల పంపిణీ చేసి 90 శాతం మందికి 9 గంటలలోపే పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల ముందు పార్థసారధి..నేను మాట్లాడుకున్నాం. అమ్మ ఒడి అంటున్నారు.. ఎలా సాధ్యమని మాట్లాడుకున్నాం. అంటే మేం జగన్ కంటే ముందే రాజకీయాల్లోకి వచ్చినా మా ఆలోచనలు అక్కడే ఉండిపోయాయి.

ఎవరితో గేమ్స్..జగన్‌మోహన్‌రెడ్డితో గేమ్స్ ఆడటమా? ..వైయస్ జగన్ పేదల పట్ల గుండె నిండ వైయస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన ధైర్యంతో ఇచ్చిన మాట కోసం మాట తప్పకుండా అమలు చేస్తున్నారు. ఇవాళ వొలంటీర్లకు ఇచ్చే రూ.125 కోట్లు గౌరవ వేతనం ఇస్తున్నారు. మేం చదువుకునే సమయంలో మాట్లాడుకునే వాళ్లం. పార్థసారధి, నేను ఇద్దరం కాపీ కొట్టి మా నియోజకవర్గంలో అమలు చేసేవాళ్లం. కానీ ఇవాళ వైయస్ జగన్ అమలు చేసే కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయి.నేను ఇంజినీరింగ్ చేరితే..సారధి కూడా ఇంజినీరింగ్‌లో చేరారు. మా నాన్న ఇచ్చే డబ్బులు ప్యాకెట్ మనీకి సరిపోయేది కాదు. డబ్బులు సరిపోవడం లేదని మా నాన్నకు ఉత్తరాలు రాసేవాళ్లం. వైయస్ జగన్ వొలంటీర్లను నియమించే సమయంలో సేవా దృక్పథం ఉన్న వారు ఈ వ్యవస్థలోకి రావాలని చెప్పారు. మంచి ఉద్యోగం వస్తే వెళ్లిపోవచ్చు అని కూడా చెప్పారు. మాలాంటి వాళ్లను రావద్దని కూడా చెప్పాడు.

మాట తప్పకుండా ప్రజలకు సీఎం వైయస్ జగన్ సేవ చేస్తున్నారు. తిరుపతిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సమయంలో ఒకాయన నన్ను కలిశారు. సార్ నాకు పింఛన్ వస్తోంది. ఇప్పుడు ఆగింది..నేను ఎవరిని అడగాలి అన్నారు. నేను వెంటనే అడ్మిన్‌కు ఫోన్ చేశాను. ఎందుకు పింఛన్ ఆగిందని అడిగాను. ఆ తరువాత ఆ పెద్దాయనను మీ కార్పొరేటర్ ఎవరని అడిగితే గుర్తు లేదన్నారు. మీ వొలంటీర్ ఎవరంటే..వెంటనే పేరు చెప్పారు. పేదవాడికి అడ్మిన్ పేరు తెలియదు. ఎందుకు పథకం ఆగిందో తెలియదు. పౌరుడికి వొలంటీర్ పేరు తెలుసు. వెంటనే వొలంటీర్‌ను అడిగితే..సార్..ఆయన పేదోడే కానీ..1700 చదరపు అడుగుల ఇల్లు ఉంది కాబట్టి పింఛన్ రావడం లేదని వొలంటీర్ చెప్పాడు. వైయస్ జగన్ వొలంటీర్లను నమ్ముకుంటే..ఆయన నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ పేరు తెలియదేమో కానీ,,వొలంటీర్ పేరు చెప్పని ఇళ్లు లేదని గర్వంగా చెప్పగలను. ఇవాళ సీఎం నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పని చేస్తున్నందుకు మనస్ఫూర్తిగా శుభాభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు.

### దేశం యావత్తూ ఏపీ వైపు: పార్థసారథి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసేందుకు సీఎం జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని బంగారు భవిష్యత్ వైపునకు సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎంతో మంది నేతలు వలంటీర్ల వ్యవస్థను మెచ్చుకున్నారని.. ప్రధాని మోదీ కూడా వొలంటీర్ల వ్యవస్థను ప్రశంసించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి.. దేశం యావత్తూ ఏపీ వైపు చూస్తోందన్నారు.

“ప్రజాసమస్యలకు గ్రామాలే వేదికలుగా మారాయి. దళారీ చేతుల్లో బందీలు కాకుండా



సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అవినీతి లేని పారదర్శక పాలన రాష్ట్రంలో సాగుతోంది. సీఎం జగన్ పాలనలో ప్రతి పేదవారికి ఒక భరోసా దొరికింది. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం

gswsvolunteer.apcfss.in

సాకారమైందని” ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు.



# పెనుమాకలో రైతుల నిరసన దీక్ష

**రాజధాని వార్తలు, అమరావతి:** తాడేపల్లి మండలం పెనుమాక గ్రామములో అమరావతి రాజధాని పెనుమాక ఐకాస ఆధ్వర్యంలో అమరావతి రైతుల నిరసన దీక్ష 483 వ రోజు మంగళవారం నిర్వహించారు.

మూడు రాజధానుల కు వ్యతిరేకంగా, ఒకే రాజధాని అమరావతి అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని,పెనుమాక గ్రామ బొడ్డురాయి సెంటర్ వద్ద నినాదించారు.

ఈ నిరసన కార్యక్రమంలో రైతులు,గుంటక సాంబిరెడ్డి,ముప్పేర సదాశివరావు, మన్నవ సాంబశివరావు,ముప్పేర సుబ్బారావు,మన్నవ వెంకటేస్వరరావు,ముప్పేర మాణిక్యాలరావు, ఉయ్యురు శ్రీనుబాబు, ముప్పేర సాంబశివరావు, చప్పిడి వెంకటేస్వరరావు, పఠాన్ జానీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 25న వైఎస్సార్ జిల్లాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- **ఇనగలూరులో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపీ, కలెక్టర్, ఓఎస్డీ తదితరులు**
- **ఎరుకుల నాంచారమ్మ దేవరకు హాజరుకానున్న సీఎం**

తొండూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 25వ తేదీన వైఎస్సార్ జిల్లాకు రానున్నారు. తొండూరు మండలం ఇనగలూరులో జరిగే ఎరుకుల నాంచారమ్మ దేవర (జాతర)కు హాజరవుతారు. ఈ నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ హరికిరణ్ సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం (12/04)సమీక్షించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, పలు అభివృద్ధి పనులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారని ఈ సందర్భంగా వారిద్దరూ తెలిపారు.

దేవరకు సంబంధించి సీఎం షెడ్యూల్‌పై ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలెక్టర్, ఎంపీ చర్చించారు. 136 ఏళ్ల తర్వాత జరుగుతున్న దేవరకు సీఎం రానుండటంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న కరోనా

-ఆందోళన లో గ్రామస్థులు
-లాక్ డౌన్ కై వాంచ

రేవేంద్రపాడు: దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో కరోనా పాజిటివ్ కేసులు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. ఆదివారం(11/04) కు 11మంది కరోనా బాధితులు క్వారెంటేన్ లో చికిత్స పొందుతున్నట్టు సమాచారం. కేసులు పెరుగుతుండటం తో పలువురు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. కొందరైతే జాగ్రత్తలు పాటించకుండా విచ్చలవిడిగా రోడ్లు పై తిరుగుతున్నారు. ముఖానికి మాస్క్ లు ధరించటం, శానిటైజర్లు వినియోగం, సామాజిక దూరం పాటించడం వంటి సూచనలు పాటించండంలేదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గ్రామ సెంటర్లలో చికెన్, మటన్ , చేపలు విక్రయాలు పెరిగి పోయాయి. గ్రామంలో మద్యం దుకాణం మరింత ప్రమాదబరితంగా మారింది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా గ్రామంలో కరోనా పాజిటివ్ కేసులు పరిశీలించి అవసరమైతే కొద్ది రోజులు లాక్ డౌన్ అమలుచేయిస్తే కేసుల పెరుగుదలను నియంత్రించవచ్చని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు

# కోవిడ్ టెస్ట్ చేయండి సారూ ?!

- **ప్రభుత్వాసుపత్రి చుట్టూ బాధితుల ప్రదక్షిణలు**
- **టెస్ట్ కిట్లు లేవని త్రిప్పి పంపుతున్న వైద్యులు**
- **టెస్టుల కోసం ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్న ప్రజలు**

**రాజధాని వార్తలు, మంగళగిరి:** కోవిడ్ లక్షణాలున్న వారు ఖచ్చితంగా కోవిడ్ టెస్ట్ చేయించుకోండి.అంటూ సూచనలిచ్చే ప్రభుత్వం టెస్ట్‌ల నిర్వహణలో విఫలం అవుతున్నట్లు తెలుస్తోంది. సాధ్యమైనన్నీ ఎక్కువ పరీక్షలు జరిపి తద్వారా పాజిటీవ్ వచ్చిన వారిని గుర్తించి కరోనా కట్టడి చేయాలని భావించిన అధికారులు గతంలో మంగళగిరి లో రోజూ 100 కోవిడ్ పరీక్షలు నిర్వహించే వారు. ఉచితంగా ఆర్టీపీసీఆర్ యాంటీజెన్ టెస్టులు విస్తృతంగా జరిపేవారు.వార్డుల్లో ప్రత్యేక క్యాంప్ లు పెట్టి మరి కోవిడ్ పరీక్షలు నిర్వహించి వైరస్ ను అదుపు చేయగలిగారు.సెకండ్ వేవ్ ప్రారంభం అయిన తరువాత పాజిటీవ్ కేసులు మళ్ళీ పెరిగిపోతూ పరిస్థితి మొదటికొచ్చింది. దీనితో దగ్గు,జలుబు,ఆయాసం,జ్వరం వంటి లక్షణాలున్న వారు స్వచ్ఛంధంగా కోవిడ్ టెస్ట్ చేయించుకునేందుకు ముందుకొస్తున్నారు.అయితే ప్రభు త్వాస్పత్రితో పాటు కుప్పరావు కాలనీ పిహెచ్ సి లో కొద్ది రోజులుగా టెస్టుల నిర్వహణ నిలిపి వేశారు.గుంటూరు నుంచి కిట్లు వస్తే టెస్టులు చేస్తామని అవి ఎప్పుడు వస్తాయో తెలియదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు త్రిప్పి పంపుతుండటంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారు. సమీపంలోని ఎన్నారై ఆసుపత్రిలో ఆర్టీపీసీఆర్ టెస్టు కు రూ.900 ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారు. కొందరైతే తాడేపల్లి వెళ్లి పరిక్ష చేయించుకుంటున్నారు.కోవిడ్ విజృంభిస్తున్న నేపద్యంలో నియోజకవర్గ కేంద్రమైన మంగళగిరి లో కోవిడ్ టెస్టులు ప్రతీ రోజూ నిర్వహించాలి.అప్పుడే వైరస్ ను అదుపు చేసేందుకు అవకాశం ఉంటుంది అనటంలో సందేహం లేదు.

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 9440662699
RAJADHANIVARTALU.COM

## లాక్‌డౌన్ తర్వాత ఏపీలోనే వ్యాపార లావాదేవీలు అధికం

- లాక్‌డౌన్ తర్వాత ఏపీలోనే వ్యాపార లావాదేవీలు అధికం
- దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధిక వృద్ధిరేటు నమోదు చేసిన రాష్ట్రం
- అంతకుముందు ఏడాదితో పోలిస్తే వ్యాపార లావాదేవీల్లో 8.83% వృద్ధి
- గత జూన్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు రూ.24,386.66 కోట్ల జీఎస్టీ లావాదేవీలు
- జీఎస్టీ కౌన్సిల్ గణాంకాల్లో వెల్లడి

2020 జూన్ నుంచి 2021 మార్చి వరకు మన రాష్ట్రంలో జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపార లావాదేవీలు 8.83 శాతం వృద్ధితో రూ.22,407.46 కోట్ల నుంచి రూ.24,386.66 కోట్లకు చేరినట్లు ఈ గణాంకాల్లో పేర్కొన్నారు. దీనిద్వారా రాష్ట్రంలో జీఎస్టీ ఫైలింగ్ ఎంత బాగా జరుగుతోందన్న విషయం కూడా తెలుస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. జీఎస్టీ వ్యాపార లావాదేవీలు కేవలం ఆ రాష్ట్రంలో జరిగిన వ్యాపార లావాదేవీలను తెలియచేస్తాయి. అంతర్ రాష్ట్ర జీఎస్టీ (ఐజీఎస్టీ) బదలాయింపుల తర్వాత ఆ రాష్ట్రానికి వచ్చిన తుది జీఎస్టీ ఆదాయం లెక్కిస్తారు.

ఆదుకున్న సంక్షేమం: ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల్లో మన రాష్ట్రంలోనే వ్యాపార లావాదేవీల్లో వృద్ధి నమోదైంది. గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు వ్యాపార లావాదేవీలను పరిగణనలోకి తీసుకుంటే అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే కర్ణాటకలో 0.18%, తెలంగాణలో 0.81%, కేరళలో 1.07%, తమిళనాడులో 3.78% వృద్ధి మాత్రమే నమోదైంది. కోవిడ్ సంక్షోభ సమయంలో మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ఆర్థికవ్యవస్థలో నగదు లభ్యత పెంచే విధంగా చర్యలు తీసుకోవడమే దీనికి కారణమని వాణిజ్యపన్నుల అధికారులు పేర్కొంటున్నారు.

**దక్షిణాది రాష్ట్రాల్లో జూన్ నుంచి మార్చి వరకు వ్యాపార లావాదేవీలు (రూ.కోట్లలో)**

| రాష్ట్రం | 2019-20 | 2020-21 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 22,407.46 | 24,386.66 | 8.83 |
| తమిళనాడు | 61,841.31 | 64,178.39 | 3.78 |
| కేరళ | 16,034.37 | 16,206.04 | 1.07 |
| తెలంగాణ | 33,257.69 | 33,527.86 | 0.81 |
| కర్ణాటక | 68,994.13 | 69,121.43 | 0.18 |

అమరావతి: లాక్‌డౌన్ తర్వాత ఆర్థికవ్యవస్థ వేగంగా పుంజుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో లాక్‌డౌన్ తర్వాత జూన్ నుంచి మార్చి వరకు జరిగిన వ్యాపార లావాదేవీల్లో వృద్ధి నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ఉన్న మహారాష్ట్రల్లో క్షీణత నమోదయితే మన రాష్ట్రంలో ఏకంగా 8.83 శాతం వృద్ధి నమోదైంది. దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధిక వృద్ధిరేటు నమోదు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. జీఎస్టీ కౌన్సిల్ విడుదల చేసిన గణాంకాల ద్వారా ఈ వివరాలు వెల్లడయ్యాయి.

# ఉగాది కానుక మామిడిపండ్ల రైతులకు కిసాన్ ఎక్స్ ప్రెస్ రైలు

- గత నెల శుభవార్తను నిజం చేసిన పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి
- ఉగాది కానుకగా ఆంధ్రప్రదేశ్ మామిడిపండ్ల రైతులకు ప్రత్యేకంగా కిసాన్ ఎక్స్ ప్రెస్ రైలు : పరిశ్రమలు, ఐ.టీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి
- సత్వరమే స్పందించి మామిడి పండ్ల సీజన్ దృష్ట్యా కిసాన్ ఎక్స్ ప్రెస్ రైలును ఏర్పాటు చేసిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి గౌతమ్ రెడ్డి
- ఆరేళ్ళ తర్వాత మళ్లీ పున:ప్రారంభం వెనుక మంత్రి మేకపాటి కృషికి ట్విట్టర్ వేదికగా ఎంపీ లావు కృష్ణదేవరాయలు అభినందనలు
- ఏపీలోని వేలాది మంది రైతులకు , వ్యాపారులకు భారీ లబ్ది
- కృష్ణా జిల్లా నూజివీడు నుంచి నేరుగా ఢిల్లీలోని ఆదర్శనగర్ కి మామిడిపండ్ల ఎగుమతి



- వ్యాపారమాల ఎక్స్ ప్రెస్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండించే ఉద్యానపంటలను దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే వీలుగా మంత్రి మేకపాటి వినతికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం
- భారతదేశంలోని మామిడిపండ్ల ఉత్పత్తిలో 22 శాతం వాటా , 12 లక్షల అమెరికా డాలర్ల విలువైన ఎగుమతుల భాగస్వామ్యం ఏపీదేనని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కు గత నెల ఢిల్లీ పర్యటనలో వివరించిన మంత్రి మేకపాటి
- అధిక ఉత్పత్తి నేపథ్యంలో అరటిపండ్లు, టమోటా పండ్ల ఎగుమతులకు వీలుగా కిసాన్ రైళ్లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మరోసారి కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసిన మంత్రి మేకపాటి
- గత మార్చి 18న ఢిల్లీ పర్యటనలో కేంద్ర పరిశ్రమలు, రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ ను కలిసి కిసాన్ ఎక్స్ ప్రెస్ రైళ్ల కేటాయించాలని వినతిపత్రం సమర్పించిన మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి
- ఏప్రిల్ 12వ తేదీ సోమవారం లాంఛనంగా ప్రారంభమైన తొలి కిసాన్ రైల్ లో నూజివీడు నుంచి ఢిల్లీకి 220 టన్నుల మామిడిపండ్ల రవాణా
- కేంద్ర ప్రభుత్వం స్పందనతో నిజమైన ఉగాది పండగొచ్చిందన్న మంత్రి మేకపాటి

ఈ సందర్భంగా రాష్ట్ర రైతులకు, ప్రజలకు..రైతు ప్రభుత్వం తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మంత్రి గౌతమ్ రెడ్డి

apindustries.gov.in

## మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్యానల్ డిస్కషన్లలో - మంత్రి గౌతమ్ రెడ్డి

అమరావతి: ఐ.టీ అగ్రగామి సంస్థ మైక్రోసాఫ్ట్ కంపెనీ నిర్వహిస్తోన్న వీడియో కాన్ఫరెన్స్ కు హాజరవుతున్న ఐ.టీ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సమావేశం - (13/04/2021). ఉదయం 8.30గం.లకు జరగనున్న వీడియో కాన్ఫరెన్స్ కు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నుండి పాల్గొననున్న మంత్రి మేకపాటి.

- కరోనా ప్రపంచంలో ఐ.టీ రంగం అభివృద్ధి సాధించేందుకు,సవాళ్ళను ఎదుర్కొనేందుకు అలవర్చుకోవల్సి న అంశాలపై ప్యానల్ చర్చలు
- కోవిడ్ కు ముందు, కోవిడ్ అనంతరం ఐ.టి రంగంలో ఇంజనీర్లకు గల నైపుణ్యం అవకాశాలు ఎలా ఉన్నాయి?
- ప్రస్తుత కరోనా ప్రపంచానికి తగిన విధంగా మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఏమైనా ఉందా?
- పోటీ ప్రపంచం, అమలులో ఉన్న విధానాలు.. ప్రస్తుత సమయానికి సరైనవా? కావా? కొత్తవి ఏమైనా పరిగణించాల్సిన విషయాలు ఉన్నాయా? వంటి ప్రశ్నలకు మైక్రోసాఫ్ట్ ప్రతినిధి ఆంథోని అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వనున్న మంత్రి మేకపాటి
- రిమోట్ లెర్నింగ్ ఎదుర్కోవడంలో దేశాలు ఏ ఏ సవాళ్లను ఎదుర్కొన్నాయి, సాంకేతికత ఎలా సహాయపడుతుంది? వంటి అంశాలపై తన అభిప్రాయాలను పంచుకోనున్న మంత్రి గౌతమ్ రెడ్డి

మైక్రోసాఫ్ట్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగే ప్యానల్ డిస్కషన్లలో మంత్రి గౌతమ్ రెడ్డి, మీటింగ్ మోడరేటర్ ఆంథోనీ సాల్సీతో వైస్ ప్రెసిడెంట్ మైక్రోసాఫ్ట్ , ఫిలిప్పీన్స్ డిపార్ట్మెంట్ అఫ్ ఎడ్యుకేషన్ నుండి అలైన్ పస్క్వువ , అండర్ సెక్రటరీబీ యునెస్కో డైరెక్టర్ న్యూ ఢిల్లీ నుండి ఏడీసీ ఫాల్ట్, హ్యాంగ్ కాంగ్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ లైమ్ చెర్ లు పాల్గొంటారు.

## సరుకు డెలివరీకి సరికొత్త ఇ-స్కూటర్



న్యూఢిల్లీ: ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారీలో ఉన్న కబీరా మొబిలిటీ హెర్క్స్-75 పేరుతో హైస్పీడ్ ఈ-స్కూటర్‌ను ప్రవేశపెట్టింది. గోవా ఎక్స్‌షోరూంలో దీని ధర రూ.89,600. పర్యావరణ అనుకూల మొబిలిటీ పరిష్కారాలను అందించే లక్ష్యం, సరుకు డెలివరీకి ఉపయుక్తంగా ఉండేలా దీనిని రూపొందించినట్టు కంపెనీ తెలిపింది. ఒకసారి చార్జ్ చేస్తే ఫిక్స్‌డ్ బ్యాటరీ అయితే 120 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. మార్చుకోవడానికి వీలుండే స్వాపేబుల్ బ్యాటరీతో 80 కిలోమీటర్లు జర్నీ చేయవచ్చు. గరిష్టంగా గంటకు 80 కిలోమీటర్ల వేగంతో పరుగెడుతుంది. కబీరా ఖాతాలో ఇప్పటికే రెండు ఎలక్ట్రిక్ బైక్స్, ఆరు స్కూటర్ మోడళ్లున్నాయి.

## 10 కోట్లు దాటిన భారత్‌పే యూపీఐ లావాదేవీలు

న్యూఢిల్లీ: ఫిన్‌టెక్ కంపెనీ భారత్ పే ఈ ఏడాది మార్చి నెలలో 10.6 కోట్ల యూపీఐ (830 మిలియన్ డాలర్ల విలువ) లావాదేవీలను సాధించింది. 2021-22లో యూపీఐ విభాగంలో మూడు రెట్ల వృద్ధిని లక్షించినట్లు కంపెనీ తెలిపింది. ఫిన్‌టెక్ పరిశ్రమలో భారత్‌పే 8.8 శాతం మార్కెట్ వాటాను కలిగింది. గత ఏడాది కాలంగా భారత్‌పే యూపీఐ పర్సన్ టు మర్చంట్ (పీ2ఎం) విభాగం శరవేగంగా అభివృద్ధి చెందింది. నగరాలలో కంటే ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలలో పీ2ఎం లావాదేవీలు పెరిగాయని భారత్‌పే గ్రూప్ అధ్యక్షుడు సుహైల్ సమీర్ తెలిపారు.

గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి మధ్య కాలంలో యూపీఐ లావాదేవీ పరిమాణం ఏడు రెట్లు వృద్ధి చెందింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మార్చి మధ్య యూపీఐ చెల్లింపులు 23.7 శాతం పెరిగాయి. కరోనా నేపథ్యంలో దేశంలో డిజిటల్ చెల్లింపులు పెరిగాయని.. దీంతో గత 12 నెలల్లో భారత్‌పే సేవలు 30 నగరాల నుంచి వంద నగరాలకు విస్తరించామని పేర్కొన్నారు. 2022 ఆర్థిక సంవత్సరంలో మరొక వంద నగరాలకు విస్తరించాలని లక్షించినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం 40 లక్షలుగా ఉన్న మర్చంట్ల సంఖ్యను 60 లక్షలకు చేర్చాలని టార్గెట్ పెట్టుకున్నామని చెప్పారు. 2023 మార్చి నాటికి భారత్‌పే చెల్లింపుల వ్యాపారం మూడు రెట్లు వృద్ధితో 30 బిలియన్ డాలర్ల టీపీవీ (టోటల్ పేమెంట్స్ వ్యాల్యూ)కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## నవరత్నాల క్యాలెండర్ విడుదల

ప్రభుత్వ క్యాలెండర్ (202-2022)ను ఆవిష్కరించిన సీఎం శ్రీ వైయస్ జగన్: శ్రీ ప్లవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా క్యాలెండర్

**ఏప్రిల్-2021:** జగనన్న వసతి దీవెన మొదటి విడత. జగనన్న విద్యా దీవెన మొదటి విడత . రైతులకు వైయస్సార్ సున్నా వడ్డీ (2019-రబీ). పొదుపు సంఘాల మహిళలకు వైయస్సార్ సున్నా వడ్డీ చెల్లింపులు.

**మే - 2021:**
వైయస్సార్ ఉచిత పంటల బీమా (2020-ఖరీఫ్). వైయస్సార్ రైతు భరోసా మొదటి విడత. మత్స్యకార భరోసా (వేట నిషేధ సబ్సిడీ). మత్స్యకార భరోసా (డీజిల్ సబ్సిడీ)

**జూన్-2021:**
వైయస్సార్ చేయూత, జగనన్న విద్యా కానుకతో పాటు, రెగ్యులర్ పథకాలు.

**జూలై-2021:**
జగనన్న విద్యా దీవెన రెండో విడత. వైయస్సార్ కాపు నేస్తం. వైయస్సార్ వాహనమిత్ర. ఇంకా రెగ్యులర్ పథకాలు.

**ఆగస్టు-2021:**
రైతులకు సున్నా వడ్డీ చెల్లింపులు (2020-ఖరీఫ్), ఎంఎస్ఎంఈ, స్పిన్నింగ్ మిల్లులకు పారిశ్రామిక రాయితీలు. వైయస్సార్ నేతన్న నేస్తం, అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు. ఇంకా రెగ్యులర్ పథకాలు.

**సెప్టెంబరు-2021:**
వైయస్సార్ ఆసరాతో పాటు, రెగ్యులర్ పథకాలు.

**అక్టోబరు-2021:**
వైయస్సార్ రైతు భరోసా రెండో విడత. జగనన్న చేదోడు (రజకులు, దర్జీలు, నాయీ బ్రాహ్మణులు). జగనన్న తోడు (చిరు వ్యాపారులు). ఇంకా రెగ్యులర్ పథకాలు.

**నవంబరు-2021:**
వైయస్సార్ ఈబీసీ నేస్తంతో పాటు, రెగ్యులర్ పథకాలు.

**డిసెంబరు-2021:**
జగనన్న వసతి దీవెన రెండో విడత. జగనన్న విద్యా దీవెన మూడో విడత. వైయస్సార్ లా నేస్తం. రెగ్యులర్ పథకాలు.

**జనవరి-2022:**
వైయస్సార్ రైతు భరోసా మూడో విడత. జగనన్న అమ్మ ఒడి. పెన్షన్ పెంపు. ఇక నుంచి నెలకు రూ.2500. ఇంకా రెగ్యులర్ పథకాలు.

**ఫిబ్రవరి-2022:**
జగనన్న విద్యా దీవెన నాలుగో విడత. రెగ్యులర్ పథకాలు.


# RAJADHANI CLASSFIED Ad. Call
# 9440662699 rajadhanivartalu.com

## EDUCATION

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

## VENDORS

- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

## HOSPITALS

- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

## INSTITUTIONS

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

## CHARITABLE

- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

## పెళ్లి పందిరి

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

For all your DTP works call 940662699


# సెకండ్ వేవ్‌ను అడ్డుకోవచ్చు

- 'అందరూ ఇలా చేస్తే సెకండ్ వేవ్‌ను అడ్డుకోవచ్చు'
- ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించేలా ప్రోత్సహించాలి
- క్లాత్ మాస్క్ అయినా ఫరవాలేదు
- మూడు, నాలుగు వారాల్లో అదుపులో సంక్రమణ రేటు
- లాక్‌డౌన్ అవసరం లేదు
- ఐసీఎంఆర్ నిపుణుడు నరేంద్ర కుమార్ అరోరా వెల్లడి

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ సహా ఇతర నగరాల్లో కల్లోలాన్ని సృష్టిస్తున్న కరోనా మహమ్మారి సంక్రమణ కట్టడి సాధ్యమే అని ఐసీఎంఆర్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని రోజులుగా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కానీ గతంలో మాదిరిగా భయపడాల్సిన అవసరం లేదని కోవిడ్-19 కోసం ఐసీఎంఆర్ ఏర్పాటు చేసిన జాతీయ టాస్క్‌ఫోర్స్‌లోని ఆపరేషనల్ రీసెర్చ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర కుమార్ అరోరా వెల్లడించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో లాక్‌డౌన్ విధించాల్సిన అవసరం ఏమాత్రంలేదని పేర్కొన్నారు. అంతేగాక సంక్రమణను అడ్డుకొనేందుకు వైరస్ వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో, సూక్ష్మ స్థాయిలో కంటైన్మెంట్ జోన్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే, మాస్క్ ధరించేలా ప్రజలను ప్రోత్సహించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో దుమ్ము నుంచి కాపాడుకొనేందుకు కండువాలు మొహానికి అడ్డంగా పెట్టుకోవడం, మహిళలు చున్నీల వంటి వస్త్రాలను ధరించడం ఆనవాయితీగా వస్తోందని, ఇలా కూడా వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని తెలిపారు.

ఇంతకుముందు కరోనా విషయంలో ప్రజల్లో చాలా భయం ఉండేది. పండ్లు, కూరగాయలను ఇంటికి తీసుకొచ్చిన తరువాత కనీసం ఐదారు గంటలు పక్కన పెట్టేవారు. అయితే నెమ్మదిగా ప్రజల్లో కరోనా భయం పోయిందని, కరోనాను నివారించడానికి ప్రజల్లో కనీసం ఉండాల్సిన భయం తప్పనిసరి అని డాక్టర్ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మాస్క్‌లు కచ్చితంగా ఉపయోగించడం కొనసాగిస్తే, కరోనా సెకండ్ వేవ్ మూడు, నాలుగు వారాల్లో ఆగిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

నగరాల్లో ఉద్యోగులు ఆఫీసుల్లో ఒకచోట కలిసి కూర్చొనే పరిస్థితుల్లో, మాస్క్‌లు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వ్యాక్సిన్ తీసుకున్నవారు సైతం తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలనిన్నారు. కేవలం ఎన్%--%95 మాస్క్‌లు మాత్రమే కాకుండా అందుబాటులో ఉన్న క్లాత్ మాస్క్‌లను అయినా వాడుకోవచ్చన్నారు. మాస్క్‌లను ధరించడం, చేతులు కడుక్కోవడం, శానిటైజర్ వాడటం దైనందిన జీవితంలో భాగం కావాలని తెలిపారు.

## సీనియర్ సిపిఐ సభ్యుడు నాగేశ్వరరావు మృతి

మంగళగిరి



సీనియర్ సిపిఐ సభ్యుడు మంగళగిరి ఇందిరా నగర్కి చెందిన తమ్ముళ్ల రాజు నాగేశ్వరరావు సోమవారం ఇందిరా నగర్ లో మృతి చెందారు ఆయన వయస్సు 70 సంవత్సరాలు ఒక కుమారుడు ఉన్నారు నాగేశ్వరరావు ఇందిరా నగర్ ఏర్పాటు కోసం జరిగిన ఇళ్ళ సాధన పోరాటంలో పాలుపంచుకున్నారు సిపిఐ పార్టీ చేసిన పోరాటంలో ముందుండి పోరాడాడు అంతేకాకుండా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా పోరాటాల్లో పాల్గొన్నారు. మంగళగిరిలో జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు నాగేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఆయన మృతి వార్త తెలుసుకున్న సిపిఐ పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి తిరుపతయ్య నాగేశ్వరరావు భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య నాగేశ్వర రావు భౌతిక కాయం సిపిఐ జెండాను కప్పి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు ఉడుత శ్రీనివాసరావు నాగేశ్వరరావు సాంబశివరావు ఉన్నారు

## ప్రజల మనిషి కుంజా బుజ్జి కి జోహార్లు..

కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంధ్ర మాల్యాద్రి



దళిత, గిరిజన, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి మూడు సార్లు శాసనసభ్యులుగా ఉండి సాధారణ జీవితం గడిపి నేడు ప్రజల నుండి దూరమైన కమ్యూనిస్ట్ యోధులు కామ్రేడ్ కుంజా బుజ్జి గారికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంధ్ర మాల్యాద్రి సంతాపం తెలియచేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

